# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 288, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -18 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఇంకెన్ని పిటిషన్లు వేస్తారు?..

## ప్రార్థనా స్థలాల అంశంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : ప్రార్థన స్థలాలకు సంబంధించిన అంశంలో కొత్త పిటిషన్లు దాఖలు చేయడంపై సుప్రీంకోర్టు అసంతృప్తిని వ్యక్తం చేసింది. సోమ వారం ప్రార్థనా స్థలాల చట్టం 1991 కింద దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టే సమ యంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ధర్మా సనం అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇలా ంటి పిటిషన్లకు ఒక ముగింపు ఉండాలి' అని వ్యాఖ్యానించారు.

2లో

## అయోధ్యకు పోటెత్తుతున్న భక్తులు..

## కిక్కిరిసిన శ్రీరామ జన్మభూమి దర్శన మార్గ్



**ప్రస్తుతం యూపీలోని ప్రయాగ్‌రాజ్ లో ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభమేళా**

ఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయోధ్య కు భక్తులు పోటెత్తుతున్నారు. నిత్యం లక్షలాది మంది యాత్రికులు అయోధ్యకు తరలి వస్తున్నారు. అక్కడ నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని సందర్శి స్తున్నారు. ప్రస్తుతం యూపీలోని ప్రయాగ్‌రాజ్ లో ప్రపంచంలోనే మిగతా..2లో

## కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల తాకిడి...

## 52 కోట్ల మంది పుణ్య స్నానాలు



- ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళాకు రికార్డుస్థాయిలో భక్తులు
- జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా
- ఈ నెల 26 వరకు కొనసాగనున్న ఆధ్యాత్మిక కార్యక్రమం

## ఎవరినీ తొలగించం...

### గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త



వివరాలు 2లో..

- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘాలతో మంత్రి డీవీబీ స్వామి సమావేశం
- ఉద్యోగుల హేతుబద్దీకరణపై చర్చలు
- ఏ, బీ, సీ కేటగిరీలుగా హేతుబద్ధీకరణ చేస్తామని వెల్లడి

అమరావతి : రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏపీ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి నేడు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘాలతో సమావేశం అయ్యారు. సర్వీసు హేతుబద్ధీకరణపై ఉద్యోగుల సంఘాల నేతల తో చర్చలు జరిపారు. ఉద్యోగుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.


## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై టీడీపీ ఫోకస్..

# పార్టీ నేతలకు చంద్రబాబు దిశా నిర్దేశం

**ఎమ్మెల్సీ ఎన్నికలపై చంద్రబాబు సమీక్ష**

- ప్రతి ఎన్నిక పరీక్ష వంటిదేనని ప్రతి ప్రతి ఎన్నికలోనూ కూటమి విజయం సాధించాలి
- ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతిరోజూ పని చేస్తున్నాం
- విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హెూమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు ఆలోచనలు
- బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం
- ఎన్నికలకు ఇక 10 రోజులు మాత్రమే సమయం ఉంది

అమరావతి : : ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించేలా నాయకులంతా సమిష్టిగా పనిచేయాలని చంద్రబాబు నాయుడు నేతలకు సూచి ంచారు. ప్రతి ఎన్నిక పరీక్ష వంటి దేనని ప్రతి ప్రతి ఎన్నికలోనూ కూటమి విజ యం సాధించాలన్నారు. మూడు పార్టీల అభ్యర్థులు కలిసి కట్టుగా పనిచేయాలి. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలని, ఓటర్లను చైతన్యపరచాలన్నారు.



దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నామని దీని ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు.యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రమంతటా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి నెలా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నామని, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నట్టు చెప్పారు.గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయి పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో రూ.780 కోట్లు చెల్లించామని, ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ ప్రదాత కేసీఆర్ బర్త్ డే వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

# ఇసుక అక్రమ రవాణాపై రేవంత్ రెడ్డి ఆగ్రహం


### ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా చూడాలని సూచన

- జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఇసుక రీచ్‌లను తనిఖీ చేయలని ఆదేశం
- ఇసుక దందాపై సీఎం రేవంత్ సీరియస్- తాట తీయాలని అధికారులకు ఆదేశం
- ఓవర్ లోడ్‌లు, దొంగ బిల్లుతో... దండుకుంటున్న ... ఇసుక దందాకు బ్రేక్ వేయసేందుకు రంగం సిద్ధం చేసింది రేవంత్ సర్కార్.



హైదరాబాద్ : తెలంగాణలో ఇసుక దొంగలు రెచ్చిపోతున్నారు. వాగు కనిపిస్తే చాలు తవ్వేస్తున్నారు. రాత్రి, పగలు అన్న తేడాలేకుండా యదేచ్ఛగా ఇసుక దందాకు తెగపడుతున్నారు. ఈ జిల్లా , ఆ..జిల్లా అన్న తేడా లేకుండా ఇసుకాసు రులు. ఇసుక రీచ్‌లను మింగేస్తున్నారు. దీంతో సర్కార్ ఖజానాకు గండికొడుతున్నారు. తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్,వరంగల్, ఖమ్మం, నల్గొండ, పాలమూర్ మిగతా..2లో

## కొత్త రేషన్ కార్డుల జారీకి ఏర్పాట్లు చేయండి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2లో

- అర్హులైన వారు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేయకుండా అవగాహన కల్పించాలన్న ముఖ్యమంత్రి
- ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో కార్డులు జారీ చేయాలన్న ముఖ్యమంత్రి
- కొత్త కార్డులకు సంబంధించి డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి

## ఢిల్లీలో భూకంపం..

## అప్రమత్తంగా ఉండాలన్న ప్రధాని



- రిక్టర్ స్కేల్ పై 4.0 తీవ్రతతో భూకంపం
- కొన్ని సెకన్ల పాటు కంపించిన భూమి
- భయాందోళనలకు లోనైన జనం ఇళ్ల నుంచి బయటికి పరుగులు
- మరోసారి భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్న మోదీ

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాలలో బలమైన భూప్రకంపనలు సంభవించిన విష యం తెలిసిందే. రిక్టర్ స్కేల్ పై 4.0 తీవ్రతతో మిగతా..2లో

# గుంటూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

- ముగ్గురు మహిళలు అక్కడక్కడ మృతి..
- 9 మందికి తీవ్ర గాయాలు..
- కూలీ పనులకు వెలుతుండగా వెంటాడిన మృత్యువు..
- పొగ మంచే ప్రమాదానికి కారణం..
- క్షతగాత్రులను గుంటూరు జి జి హెచ్ తరలింపు..
- ఎమ్మెల్యే ధూళిపాళ్ల పరామర్శ.







పొన్నూరు ఫిబ్రవరి17. జనం రిపోర్టర్: పొట్టకూటికోసం కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే వ్యవసాయ కూలీలపై పొగ మంచు తోడై ఆర్టీసీ బస్సు రూపంలో ముగ్గురు నీ మృత్యువుడిలోకి తీసుకెళ్లడంతో పాటు 8 మందిని క్షతగాత్రులు చేసిన తీవ్ర ఘటన గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం నారాకోడూరు బుడంపాడు ప్రధాన రహదారిపై సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. చేబ్రోలు మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ రోజువారీ మాదిరిగానే తెల్లవారుజాములేచి నీరుకొండ గ్రామములో మిరప మిరపకోత పనుల కోసం గ్రామంలో ఆటో మాట్లాడుకొని 12 మంది మహిళలు నారాకోడూరు గుంటూరు వైపు నారాకోడూరు ప్రధాన రహదారిపై బయలుదేరారు. బుడంపాడు గ్రామం సమీపంలో ఆర్టీసీ బస్సు కు ఆటో ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోనే ముగ్గురు మహిళలు మృతి చెందారు. డ్రైవర్ తో సహా ఎనిమిది మంది కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఆ ప్రాంతమంతా రక్తం ముద్దగా మారి కూలీలు చెల్లాచెదురై ఆటో నామరూపాలు లేకుండా విరిగిపోయింది. సుద్ధపల్లి గ్రామానికి చెందిన అరుణ (39), నాంచారమ్మ (40), సీతారావమ్మ (41) మృతి చెందారు. మృతదేహాలను మార్చురీకి తరలించారు. జతగాత్రులలో చేర్పించారు. ఘటన సమాచారం తెలుసుకున్న పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి మృతుల కుటుంబాలకు తన సానుభూతి తెలిపి క్షతగాత్రులను పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులను కోరారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని అలానే క్షతగాత్రులకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాల ఆర్తనాధాలతో వైద్యశాల లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## భారత ఎన్నికల్లో అమెరికా జోక్యం!



- దేశంలో ఓటింగ్ పెంచేందుకు 21 మిలియన్ డాలర్ల అమెరికా నిధులు
- వాటిని నిలిపివేస్తున్నట్టు డోజ్ విభాగం ప్రకటన
- దేశ ఎన్నికల్లో బయటి శక్తులు జోక్యం చేసుకోవడమేనన్న బీజేపీ

వాషింగ్టన్ : మన దేశ ఎన్నికల ప్రక్రియలో అమెరికా జోక్యం చేసుకునేందుకు యత్నించిందా? దేశంలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు మునుపటి బైడెన్ సర్కారు మిగతా..2లో

## ఇంకెన్ని పిటిషన్లు వేస్తారు?..
## ప్రార్థనా స్థలాల అంశంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఇదే అంశంపై దాఖలైన కొత్త పిటిషన్లను విచారణ చేపట్టదని స్పష్టం చేశారు.అయితే అదనపు అంశాలను జతచేస్తూ కొత్తగా పిటిషన్ దాఖలు చేయడం అనుమతించింది. కానీ ఇప్పటివరకు దాఖలు చేసిన కొత్త పిటిషన్లపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. కాంగ్రెస్, మజ్లిస్‌తో పాటు ఇతర రాజకీయ పార్టీలు 1991 ప్రార్థనా స్థలాల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్ల తరుపున సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ తన వాదనల్ని వినిపిస్తున్నారు.ఇక విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో కొత్త పిటిషన్లు దాఖలు చేయడానికి అనుమతించామని, కానీ ఇలాంటి వ్యాజ్యాలకు ఒక పరిమితి ఉండాలని గుర్తు చేసింది. ప్రార్థన స్థలాలకు సంబంధించిన కొత్త పిటిషన్లు దాఖలు చేస్తే.. అందులో కొత్త అంశాలను జోడించాలని, అలా అయితేనే వాటిని విచారణ చేపడతామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ మొదటి వారానికి వాయిదా వేసింది.

## అయోధ్యకు పోటెత్తుతున్న భక్తులు..
## కిక్కిరిసిన శ్రీరామ జన్మభూమి దర్శన మార్గ్

మొదటి పేజి తరువాయి

అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభమేళా జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈ క్రమంలో పుణ్యస్నానాల అనంతరం భక్తులు అట్నుంచి అటు అయోధ్య బాట పడుతున్నారు. అయోధ్యలో కొలువుదీరిన బాల రాముడిని దర్శించుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా అయోధ్యకు భక్తుల రద్దీ పెరిగినట్లు ఆలయ ట్రస్ట్ తెలిపింది. నిత్యం లక్షల్లో యాత్రికులు రామ్‌లల్లా దర్శనానికి వస్తున్నట్లు పేర్కొంది. భక్తులు రామ్ లల్లాతోపాటు హనుమాన్‌గర్హి ఆలయాన్ని సందర్శిస్తున్నట్లు తెలిపింది. ఇక భక్తులు అధిక సంఖ్యలో వస్తుండటంతో శ్రీరామ జన్మభూమి దర్శన మార్గ్ రద్దీగా మారింది. మరోవైపు భక్తుల రద్దీ నేపథ్యంలో రామ్ లల్లా దర్శన వేళల్లో అధికారులు మార్పులు చేశారు. ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఆలయాన్ని భక్తుల దర్శనార్థం తెరిచి ఉంచనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు వెల్లడించింది. మొన్నటి వరకు ఆలయాన్ని ఉదయం 7 గంటలకు తెరిచేవారు. ఇప్పుడు ఓ గంట ముందు సాధారణ ప్రజల దర్శనం కోసం తెరుస్తున్నారు. కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13వ తేదీన ప్రారంభమైన మహా కుంభమేళా.. ఫిబ్రవరి 26 శివరాత్రి రోజున ముగియనుంది. దాదాపు 45 రోజులపాటూ జరిగే ఈ మహా కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 50 కోట్ల మంది భక్తులు వస్తారని యూపీ ప్రభుత్వం ముందుగానే అంచనా వేసింది. అయితే, అంచనాలకు మించి భక్తులు తరలివస్తున్నారు. ఇప్పటికే 53 కోట్ల మంది భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడించింది.

## కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల తాకిడి...
## 52 కోట్ల మంది పుణ్య స్నానాలు

న్యూఢిల్లీ : యూపీలోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. కోట్లాదిగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. ఈ క్రమంలో కుంభమేళా ప్రారంభమైన గత నెల 13వ తేదీ నుంచి ఇప్పటి వరకూ రికార్డు స్థాయిలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించినట్లు అధికారులు వెల్లండించారు. త్రివేణి సంగమంలో ఇప్పటి వరకూ 52 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ ప్రకటించింది. దీంతో ప్రపంచంలోనే ఇంత మంది భక్తులు పాల్గొన్న మొదటి కార్యక్రమంగా కుంభమేళా రికార్డు సృష్టించింది. కాగా, జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా... ఈ నెల 26 వరకు కొనసాగనుంది. దాదాపు 45 రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 40 కోట్ల మంది భక్తులు వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ముందుగా అంచనా వేసింది. అయితే, అంచనాలకు మించి భక్తులు తరలివస్తున్నారు.

## బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు
## శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ట్విట్టర్(ఎక్స్) వేదికగా శుభాకాంక్షలు తెలిపింది. తెలంగాణ ప్రదాత కేసీఆర్ బర్త్ డే వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు మొక్కలు నాటి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్ ముదిరాజ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు మహమూద్ అలీ, వి.శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై రూపొందించిన డాక్యుమెంటరీని పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఇక అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, యూకే తదితర దేశాల్లోనూ బీఆర్ఎస్ ఎన్నారై శాఖ ఆధ్వర్యంలో కేసీఆర్ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ పిలుపు మేరకు వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటారు. ఇక అమెరికాలో రక్తదాన శిబిరం కూడా నిర్వహించారు.

## ఢిల్లీలో భూకంపం..
## అప్రమత్తంగా ఉండాలన్న ప్రధాని

మొదటి పేజి తరువాయి

భూకంపం సంభవించింది. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో భయాందోళనలకు లోనైన జనం ఇళ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. అయితే, ఆస్తి, ప్రాణనష్టమేమీ సంభవించకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ భూకంపంపై తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. భయాందోళనలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మరోసారి భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉండటంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుత పరిస్థితిని అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారని మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఇక భూకంపం కారణంగా సంభవించిన బలమైన ప్రకంపనల తో ఢిల్లీ, నోయిడా, గ్రేటర్ నోయిడా, ఘజియాబాద్ లలో అనేక ఎత్తైన భవనాల నివాసితులు బయటకు పరుగులు తీశారు. కాగా, ఢిల్లీలో భూకంపం వచ్చినప్పుడు పెద్ద శబ్దం వినిపించిందని అధికారి ఒకరు తెలిపారు. అటు ఢిల్లీ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి అతిశీ కూడా ఈ భూకంపంపై స్పందించారు. "ఢిల్లీలో ఇప్పుడే బలమైన భూకంపం సంభవించింది. అందరూ సురక్షితంగా ఉండాలి" అని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి
## ఏర్పాట్లు చేయండి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : : తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి రేవంత్ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. ఆలస్యం చేయకుండా కొత్త రేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ కార్డులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా జిల్లాల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. సోమవారం కొత్త రేషన్ కార్డులకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి పలు డిజైన్లను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల గురించి చర్చ నడుస్తున్న సంగతి తెలిసిందే. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇప్పటిదాకా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. నూతనంగా దరఖాస్తులు చేసుకునే వారికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. దీంతో మీ-సేవా కేంద్రాలకు ప్రజలకు జనం క్యూ కడుతున్నారు. గత రెండ్రోజుల నుంచి మీ-సేవా కేంద్రాల దగ్గర రద్దీ నెలకొంటోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా జాబితాలో తమ పేర్లు రాలేదని మీ-సేవా కేంద్రాల్లో తిరిగి దరఖాస్తు చేసుకుంటున్నారు. అలాంటి వారికి అధికారులు అవగాహన కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజాపాలన, ప్రజావాణి సమయంలో దరఖాస్తులు ఇచ్చిన వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే వారి దరఖాస్తులు ఇప్పటికే ప్రాసెస్ చేయబడ్డాయి. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 6.68 లక్షల నిరుపేద కుటుంబాలను కొత్త రేషన్ కార్డులకు అర్హులుగా గుర్తించింది. వీరి జాబితాను రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రతినిధులకు పంపారు. ఆ కుటుంబాల జాబితాలో 11,65,052 మంది వ్యక్తుల పేర్లు ఉన్నాయి. జనవరి 20 నుంచి 24 వరకు అభ్యంతరాలను ఆహ్వానిస్తూ ప్రభుత్వం గ్రామ, బస్తీ సభలను నిర్వహించింది. అ తర్వాత జనవరి 26న రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై టీడీపీ ఫోకస్.. పార్టీ నేతలకు చంద్రబాబు దిశా నిర్దేశం

మొదటి పేజి తరువాయి



2024 సార్వత్రిక ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి ప్రజలు తీర్పు ఇచ్చారు. దీనికి కారణం ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకమని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అది కనిపించాలన్నారు.ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతిరోజూ పని చేస్తున్నామని వ్యవస్థలను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించామని పాలనలో స్పష్ట మైన మార్పు తీసుకొచ్చామని చంద్రబాబు నేతలకు వివరించారు.బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టు బడిదారుల్లో నమ్మకం కల్పించామన్నారు. దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టు బడులకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నామని దీని ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు.యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రమంతటా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి నెలా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నామని, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నట్టు చెప్పారు.గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయి పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో రూ.780 కోట్లు చెల్లించామని, ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు ఆలోచనలు చేస్తున్నట్టు చెప్పారు.ఇవన్నీ 8 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేపట్టిందని చేసిన మంచి కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఎన్నికలకు ఇక 10 రోజులు మాత్రమే సమయం ఉందని మూడు పార్టీల నేతలు నిత్యం సమన్వయంతో ఉండాలన్నారు.అన్ని పార్టీల నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పని చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే మెరుగ్గా ఉండాలని చంద్రబాబు సూచించారు.

## ఇసుక అక్రమ రవాణాపై రేవంత్ రెడ్డి ఆగ్రహం

మొదటి పేజి తరువాయి






జిల్లాల్లో ఇసుక రీచ్‌లు ఉన్నాయి. వీటిలో ఇసుక తవ్వాలంటే%ా%. టిజీఎండీసీ అనుమతులు అవసరం. ఇసుక కొనుగోళ్ల ప్రక్రియ అంతా టిజీఎండీసీ అద్వర్యంలో అది కూడా ఆన్ లైన్ లో జరగాలి. అయితే%ా%. టిజిఎండీసీ వెబ్ సైట్‌లో ఓపెన్ కాకుండానే%ా% చాలా చోట్ల ఇసుక తరలిపోతుంది. ఉమ్మడి కరీంనగర్ లోని తాడిచర్ల బ్లాక్ 1, తాడిచెర్ల బ్లాక్ 2, ఖమ్మపల్లి, ఉటూరు. సూర్యపేట్ జిల్లా వంగమర్తి, ములుగు ఇలా%ా% ప్రతి ఇసుక రీచ్‌ల నుంచి ప్రతి రోజు వందల కొద్ది లారీలు ఇసుకను తరలిస్తున్నారు. దొంగ బిల్లు, ఓవర్ లోడ్‌లతో%ా%. దోచేస్తున్నారు. ఇలా కోట్ల రూపాయల విలువపై ఇసుకను సాండ్ కేటుగాళ్ళు దోచుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు రావల్సిన ఆదాయానికి గండి కొడుతుండటంతో రేవంత్ సర్కార్ సీరియస్ గా తీసుకుంది.

**దొంగ చాటుగా రవాణా %-**

ఇసుక ద్వారా సర్కార్ కు ఏడాదికి 6వేల కోట్లకు పైగా . ఆదాయం రావాల్సి ఉంది. అంతేకాదు.. ప్రభుత్వం ఇందిరిమ్మ ఇండ్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇసుక అవరం ఎంతో ఉంది. ఇలా విలువైన కొందరు దందాగా చేసుకోవడంపై . సర్కార్ సీరియస్ తీసుకుంది. రాష్ట్రంలో జరుగుతున్న అక్రమా ఇసుక రవాణపై%ా%ఉక్కుపాదం మోపాలని డిసైడ్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. గత మైనింగ్ సమీక్షలతో ఇందిరమ్మ ఇండ్లుకు ఉచిత ఇసుక ఇస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి%ా% దీనికి సంబంధించి అధికారులు ఆదేశాలు కూడా జారి చేశారు. అయినా ఇసుక దందా కొనసాగు తుండటంతో. ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను స్పష్టమైన ఆదేశాలు జారి చేశారు. ఇసుక రీచ్ లను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు చేపట్టాలని ఆదేశించిన సీఎం ఇసుక అక్రమ దందాకు పాల్పడుతన్న అక్రమార్కులపై కఠీన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్కార్ ఖజానాకు గండికొడుతున్న వారికి. సహకరించవద్దని. ప్రజా ప్రతినిధులకు సైతం గతంలోనే సీఎం సూచించన సంగతి తెలిసిందే. మొత్తానికి రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణను అరికట్టకపోతే. ఇటు ఖజానాకు నష్టం కాకకుండా.. ప్రభుత్వ ప్రాజెక్టుకు సైతం ఇసుక కొరత నెలకొనే ప్రమాదం ఉంది. దీంతో అలర్ట్ యిన రేవంత్ సర్కార్ ఇసుక దొంగల తాటా తీస్తామంటుంది. అయితే.. ప్రతి చోట ఇసుక దోపిడి వెనుక ఉన్న అధికారులు, రాజకియ నాయకుల దందాలకు ఎలా బ్రేక్ వేస్తున్నందో చూడాలి.

## కేసీఆర్ నాకు మాత్రమే కాదు..
## యావత్ తెలంగాణ జాతికి హీరో

హైదరాబాద్: కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని చెప్పారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.

## రూటు మార్చిన కేసీఆర్,
## టార్గెట్ రేవంత్- కీలక నిర్ణయం..!!



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ ప్రతి పక్ష పార్టీలే లక్ష్యంగా కొత్త రాజకీయ వ్యూహాలను అమలు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దిశ గా కసరత్తు కొనసాగుతోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పెండింగ్ పథకాల అమలు పైన నిర్ణయం ప్రకటించనున్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం కేసీఆర్ ఇక రాజకీయంగా యాక్టివ్ కావాలని డిసైడ్ అయ్యారు. కొత్త కార్యాచరణ తో రేవంత్ టార్గెట్ గా రంగంలోకి దిగేందుకు సిద్దం అవుతు న్నారు. అందులో భాగంగా కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేసీఆర్ కార్యాచరణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయంగా తిరిగి యాక్టివ్ కానున్నారు. జిల్లాల పర్యటనలు.. భారీ బహిరంగ సభలకు సిద్ధం అవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత కేసీఆర్ రాజకీయం గా మౌనం పాటిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రచారం చేసినా.. పార్టీకి ఒక్క సీటు దక్కలేదు. ఆ తరువాత పార్టీ నేతలతో అప్పుడప్పుడూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కేసీఆర్ ఒక్క సారి మాత్రమే అసెంబ్లీకి హాజరయ్యారు. ఇక, తాజా గా తిరిగి రాజకీయంగా ప్రజల్లోకి రావాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఈ నెల 19న కేసీఆర్ పార్టీ నేతల తో కీలక సమావేశం ఏర్పాటు చేసారు. ఇక ప్రజల్లోనే టీఆర్ఎస్ ఆవిర్భవించి ఈ నెల 19వ తేదీకి 25 ఏళ్లు పూర్తి కానుంది. 2023 లో టీఆర్ఎస్ కొత్త పేరుతో బీఆర్ఎస్ గా రూపాంతరం చెందింది. దీంతో, ఈ సారి పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేదికగా కొత్త కార్యాచరణ ప్రకటించేందుకు కేసీఆర్ సిద్దమైనట్లు తెలుస్తోంది. రేవంత్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతుండటంతో.. ఇక రాజకీయంగా దూకుడు పెంచాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ సమావేశంలో పార్టీ శ్రేణులకు ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూనే.. ప్రజల్లో ప్రభుత్వం పైన అభిప్రా యం గురించి తాను నిర్వహించిన సర్వే నివేదికలను కేసీఆర్ వెల్లడించనున్నారు. ప్రతిపక్ష పాత్ర లో ప్రజల్లోకి వెళ్లేలా కొత్త కార్యాచరణ పైన కేసీఆర్ ప్రకటన చేసేందుకు సిద్దం అవుతున్నారు. అన్ని జిల్లాల్లోనూ పర్యటనలు ఉండేలా షెడ్యూల్ ఖరారు చేస్తున్నారు.

## భారత ఎన్నికల్లో అమెరికా జోక్యం!

మొదటి పేజి తరువాయి

21 మిలియన్ డాలర్లు కేటాయించడం, తాజాగా ట్రంప్ సర్కారు వాటిని నిలిపివేయడం చర్చనీయాంశంగా మారింది. భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి అమెరికా ప్రభుత్వం అందజేసే 21 మిలియన్ డాలర్లను ఇక నుంచి నిలిపివేస్తున్నట్టు ట్రంప్ యంత్రాంగంలో కీలక పాత్ర పోషిస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ప్రకటించింది. 'అమెరికా పన్ను చెల్లింపుదారులు చెల్లించే ప్రతి డాలర్ సొంతానికి మాత్రమే కేటాయిస్తాం. మిగిలినవన్నీ రద్దు చేస్తున్నాం' అని ప్రకటించింది.

ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవడమే

అమెరికా నిధులపై బీజేపీ ప్రతినిధి అమిత్ మాలవీయ స్పందించారు. ఇది కచ్చితంగా భారతదేశ ఎన్నికల ప్రక్రియలో బయటి శక్తులు జోక్యం చేసుకోవడమేనని అన్నారు. 'ఈ నిధుల వల్ల ఎవరికి ప్రయోజనం జరిగింది? కచ్చితంగా అధికార బీజేపీకి అయితే కాదు' అని ఆయన స్పష్టం చేశారు. గత యూపీఏ ప్రభుత్వం దేశ ప్రయోజనానికి భంగం కలిగించే వ్యతిరేక శక్తులు భారత సంస్థలలోకి చొరబడటానికి వీలు కల్పించిందని ఆయన ఆరోపించారు. మన ఎన్నికల ప్రక్రియపై అమెరికా కేంద్రంగా ఉండే బిలియనీర్, కాంగ్రెస్, గాంధీల కుటుంబ సన్నిహితుడు జార్జి సోరోస్ నీడ అలుముకోవడాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. భారతదేశ ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియ పారదర్శకంగా, అందరినీ కలుపుకుని సాగిందని, అప్పట్లో భారత ఎన్నికల ప్రక్రియ విదేశీ ఆపరేటర్లకు అప్పగించారనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన ఆరోపించారు. అయితే దీనిని కాంగ్రెస్ వర్గాలు ఖండించాయి. తన వైఫల్యాలను దాచుకోవడానికి ఇలాంటి ఆరోపణలు చేస్తున్నదని పేర్కొన్నాయి.

## ఎవరినీ తొలగించం...

### గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త

ప్రమోషన్లు కల్పించాలని, పీఆర్సీ అమలు చేయాలని మంత్రికి వినతులు అందాయి. ఈ సందర్భంగా మంత్రి డీవీబీ స్వామి మాట్లాడుతూ... గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ఏ, బీ, సీ కేటగిరీలుగా హేతుబద్ధీకరణ చేయాలని నిర్ణయించామని వెల్లడించారు. సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, సర్వీసు నిబంధనలు రూపొందిస్తామని తెలిపారు. హేతుబద్ధీకరణపైనా అధికారుల కమిటీ పరిశీలిస్తుందని అన్నారు. హేతుబద్ధీకరణ ప్రక్రియతో కొందరిని తొలగిస్తారన్న అపోహలు వద్దని మంత్రి స్పష్టం చేశారు. ఎవరినీ తొలగించట్లేదని, కొన్ని శాఖల్లో చాలా ఖాళీలు ఉన్నాయని వివరించారు. మహిళా పోలీసుల విషయంలోనూ నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, హోం శాఖను సంప్రదించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి డీవీబీ స్వామి కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిపార్ట్‌మెంట్ టెస్టులు పాస్ కాకుండా ప్రమోషన్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ప్రభుత్వం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని హేతుబద్ధీకరణ అంశంపై నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## పెరుగుతున్న జీబీఎస్ కేసులు...
## కీలక ఆదేశాలు జారీ చేసిన చంద్రబాబు



ఏపీలో గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) కేసులు పెరుగుతుండటం కలకలం రేపుతోంది. గుంటూరులోని జీజీహెచ్ లో ఓ మహిళ మృతి చెందడం ఆందోళనను పెంచుతోంది. అధికారిక లెక్కల ప్రకారం ఏపీలో ఇప్పటి వరకు 17 కేసులు నమోదయ్యాయి. అయితే, ఈ సంఖ్య ఇంతకంటే ఎక్కువగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇది అంటువ్యాధి కాదని వైద్య నిపుణులు చెబుతున్నా... ప్రజల్లో మాత్రం ఆందోళన తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో జీబీఎస్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. బీజీఎస్ కేసులు, వ్యాధి లక్షణాలపై అధికారులతో చర్చించారు. వ్యాధి కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలపై దృష్టి సారించాలని... ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలను కల్పించాలని చెప్పారు. ఇంజెక్షన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జీబీఎస్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ కార్యదర్శి కృష్ణబాబు, ఆరోగ్యశాఖ్య సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష



రేపల్లె (జనం రిపోర్టర్ ): అరవపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి పర్వదినాని పురస్కరించుకొని తీసుకోవలసిన చర్యలపై ముందస్తు ఏర్పాట్లు పైన తాసిల్దార్ రేపల్లె వారి అధ్యక్ష తన మండల స్థాయి అధికారులు అందరితో సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు చేయడం జరిగింది తిరుమలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా తగిన చర్యలు ఆయా శాఖల వారు తీసుకోవాలని తెలియజేశారు. పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది అధికారులు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచి అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలను చేపట్టాలన్నారు ప్రొహిబిషన్ అధికారులు అరవపల్లి ప్రాంతంలో మద్యం విగ్రహాలు జరగకుండా కొట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి ఆర్ ఐ రాంబాబు వివిధ శాఖల అధికారులు సిబ్బంది దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ):తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం, జాతిపిత కెసిఆర్ జన్మదినం సందర్భంగా చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీ లోని ఆదర్శ అనాధ ఆశ్రమంలో సోమవారం రాష్ట్ర బిఆర్ఎస్ యువజన నాయకుడు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. విద్యార్థులకు అల్పాహారం, పండ్లు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తోట మహేష్ యాదవ్, సొంటి చంద్రశేఖర్ రెడ్డి, అజయ్ కుమార్, రవి యాదవ్ ప్రవీణ్ చారి, సాయి యాదవ్, సూర్య, సుబ్బు కుందరపు రాజేష్ , గణేష్, తరుణ్ పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి విఠలేశ్వర ఆలయంలో 19న గణేశ కల్యాణ మంటపం ప్రారంభోత్సవం

రంగారెడ్డి జిల్లా జనం రిపోర్టర్ (జనం రిపోర్టర్ ):శంకర్‌పల్లి పట్టణ పరిధి విఠేశ్వరాలయంలో 19న గణేశ కల్యాణ మంటపం ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని శ్రీ విఠలేశ్వర హనుమత్ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం గం. 6 లకు మహాగణపతి వాస్తు హోమం, గం.10.30 లకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం ఉంటుందన్నారు. దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొనవచ్చని, మధ్యాహ్నం గం. 12:30 లకు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడమైనదని పేర్కొన్నారు.

## ఎంపీడీవోల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు ఎన్నిక



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):వనపర్తి జిల్లా ఎంపీడీవోల నూతన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా అమరచింత ఎంపీడీవో పి శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం అమరచింత ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది కలిసి నూతనంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరసింహయ్య జూనియర్ అసిస్టెంట్లు యాదయ్య దేవన్న రామాంజనేయులు పంచాయతీరాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి ఎండి గౌస్ రాములమ్మ కంప్యూటర్ ఆపరేటర్లు ఉమా శ్యామ్ గేకేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి యాగం పోస్టర్ ఆవిష్కరించిన గుండాల ఎంపీటీసీ, సర్పంచ్ ఆదినారాయణ



ఎటపాక (జనం రిపోర్టర్ ):గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి. మార్చి 12వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఎటపాక మండలం గుండాల ఎంపీటీసీ పరిధిలో గల పాత గుండాల గ్రామంలో 23న అష్టలక్ష్మి యాగం కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్, బుద్ధ ఆదినారాయణ, స్థానిక రామాలయం ఆవరణలో పోస్టర్ ను ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ, లోక కళ్యాణం కోసం చేసే ఈ బృహత్తరమైనటువంటి కార్యక్రమంలో, మహిళలు, పిల్లలు, జంటలు,జంటలుగా కుటుంబ సమేతంగా వచ్చి, అష్టలక్ష్మి యాగం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కూడా పాల్గొని అష్టలక్ష్మి అనుగ్రహాన్ని పొందాలని సూచించారు. అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ చారి స్వామీజీ మాట్లాడుతూ మహిళల కొరకు,సుమంగళి యాగం, కుంకుమార్చన, మరియు విద్యార్థుల కొరకు, హయగ్రీవ యాగం, మరియు వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుంది, అంతేకాకుండా ప్రతిరోజు యజ్ఞం జరిగే సమయంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించవచ్చునని భక్తులకు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక చార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ చారి స్వామీజీ, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్, బుద్ధా ఆదినారాయణ, నక్క భాస్కరరావు రిటైర్డ్ ( డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ ) కుందూరు రామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు,



అన్నెం ఏడుకొండల రెడ్డి, సారెడ్డి ఏడుకొండలు రెడ్డి, దుద్దుకూరి శ్రీనివాసరావు, గార్లపాటి శ్రీనివాసరావు, మద్దినేని శేఖర్ బాబు, పుట్టి వెంకటేశ్వరరావు, మరియు, పురుషోత్తపట్నంలో ఉన్న మహిళలు, ముదునూరి జగన్నాథ రాజ్, రాజేందర్, భద్రాచలంలోని శాంతినగర్ లో గల, అష్టలక్ష్మి వైభవ దీపిక నుంచి మహిళలు పాల్గొన్నారు.

# కులగణన చేపట్టిన దమ్మున్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి ..

**వివరాలు ఇవ్వనివారు రీసర్వే లో అందించాలి ..**

**అన్ని వర్గాలకు జనాభా ప్రాతిపదికన సమన్యాయం ..**

**మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ సూచనల మేరకు ఆయన ఆదేశాలతో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గతంలో కేవలం ఆలోచన చేసేందుకు సైతం సాహసించని స్థాయిలో కులగణన సర్వే నిర్ణయం తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా 50 రోజులపాటు దాదాపు లక్షకు మందికి పైగా ఎన్యుమరేటర్లు పాల్గొని 150 కుటుంబాలకు ఒక యూనిట్ గా తీసుకొని కులగణన సర్వేను నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...

### రాష్ట్రవ్యాప్తంగా

3 కోట్ల 54 లక్షల జనాభా...1 కోటి 15 లక్షల 17 వేల 457 కుటుంబాలు ఉండగా..1 కోటి 12 లక్షల 15 వేల 134 కుటుంబాల సర్వే పూర్తి చేశారని,కేవలం 3 లక్షల కుటుంబాల సర్వే మిగిలి ఉందని తెలిపారు. దాదాపు 96 శాతం సర్వే పూర్తి కాగా, మిగతా కుటుంబాలు అందుబాటులో లేక పోవడం, ఇతర కారణాల వల్ల సర్వేకు వివరాలు అందించలేదని తెలిపారు. అలాంటి కుటుంబాల కోసమే కులగణన సర్వేను మరోసారి నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు.ఆ కుటుంబాలు తాజాగా జరుగుతున్న సర్వేలో వివరాలు అందించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి అగ్రకులానికి చెందిన వ్యక్తి అయిన ఎలాంటి బేషజాలకు పోకుండా రాష్ట్రంలో పూర్తిస్థాయిలో కులగణన సర్వే చేపట్టి ,బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు అగ్రకులాలు ఎంతమంది ఉన్నారో ఒక అధికారికంగా లెక్క తీసి అలాంటి లెక్కలను శాసనసభ వేదికగా అధికారికంగా ప్రకటించి సాహసోపేతమైన చర్య చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలియజేశారు. గతంలో ఎవ్వరు ఇలాంటి సాహసోపేత నిర్ణయం చేపట్టలేదని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కులగణన చేపట్టగా ప్రతిపక్షాలు ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చేసి చూపిస్తున్నాయని, ఇలాంటివి సరి కాదన్నారు. ఏదైనా సద్విమర్శ ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే స్వాగతిస్తామని, అంతేగాని ప్రతి చిన్న విషయానికి విమర్శించడం తగదని అన్నారు. కులగణన సర్వే తో బీసీలకు 42% జనాభా ఉందని తెలిసిందని, అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ మైనార్టీల సైతం వారికున్న జనాభా స్థాయిలో మేము ఎంత ఉంటే మాకు అంత అదే స్థాయిలో రిజర్వేషన్లు దక్కాలనే ఒక రకమైన డిమాండ్ ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సైతం సహేతుకంగా చేపట్టి అన్ని వర్గాలకు సమ న్యాయం చేసేలా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, మందకృష్ణ మాదిగ సైతం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కొన్ని సూచనలు చేశారని వాటిని సైతం రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని అన్ని చర్యలు చేపడుతుందని అన్నారు. గతంలో కేవలం కొన్ని గంటల వ్యవధిలో ఆగమేఘాల మీద సర్వే చేపట్టారని, అయితే సర్వే రిపోర్ట్ ను గత ప్రభుత్వం ఎన్నడూ అధికారికంగా విడుదల చేయలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పకడ్బందీగా 50 రోజులపాటు కులగణన సర్వే చేపట్టి శాసనసభలో అధికారికంగా ప్రవేశపెట్టి పూర్తిస్థాయిలో ఆమోద ముద్ర వేయించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు అందరికీ దక్కుతుందని అన్నారు. కుల గణన సర్వేలో మిగిలిపోయిన మూడు లక్షల కుటుంబాలు సైతం మరోసారి చేపడుతున్న సర్వేలో పూర్తి వివరాలు అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, రవికుమార్ యాదవ్, గణేష్ కుమార్, ఏ రవికుమార్, ఆనంద్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, రాజప్ప గౌడ్, శివరాం రెడ్డి, కావలి ఆంజనేయులు, కావలి రాజేందర్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, వాకిటి భాస్కర్, ఆనంపల్లి రమేష్, శేఖర్, రాము ,తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



అమరచింత వనపర్తి ప్రతినిది(జనం రిపోర్టర్ ):పేదల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ మంగమ్మ మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్ అన్నారు. సోమవారం మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మాజీ జడ్పిటిసి రాజేందర్ సింగ్ ఇంటి ఆవరణలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మంగమ్మ, రాజేందర్ సింగ్, ఎస్సే రాజు, ముదిరాజ్ రమేష్ అక్కల నరసింహులు గౌడ్, నాగభూషణం గౌడ్,మరెడ్డి నరేష్ రెడ్డి,చిన్న బాలరాజు, కేక్ కట్ చేసి కేసిఆర్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షలు



పట్టువదలని విక్రమార్కుడిలా నెరవేర్చి తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు పరిపాలించి పేదల ఆశాజ్యోతి గా కేసీఆర్ మిలిగారని కొనియాడారు. కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని బాలికల ఉన్నత పాఠశాలలో నాయకులు మొక్కలు నాటారు. హరితహారం పేరిట తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం వల్ల ఈనాడు వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని నేతలు కేసీఆర్ ను పొగడ్తలతో ముంచేత్తారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జింక రవి, తోకలి రమేష్ నాయుడు, సయ్యద్ కలాం పాషా, రాజశేఖర్ రెడ్డి, జయసింహారెడ్డి షంషీర్ తెలుగు రమేష్ ముదిరాజ్, పురుషోత్తం, శంకర్ పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైవర్ల సంక్షేమ సంఘం బోర్డు ను ఏర్పాటు చేయాలి,

**డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్తో కూడిన సమగ్ర సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలి**

**:ఏఐటియుసి సిపిఐ జిల్లా నాయకుల డిమాండ్**



వేలేరుపాడు (జనం రిపోర్టర్ ): వేలేరుపాడు మండల ఆల్ ఇన్ వన్ కారు డ్రైవర్స్ యూనియన్ ( ఏఐటియుసి) సర్వసభ్య సమావేశం వేలేరుపాడు మండల సిపిఐ పార్టీ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు సూరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే , జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్. కృష్ణ చైతన్య మండల సిపిఐ కార్యదర్శి బాడిస రాము మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు పది లక్షల మంది ఆటో డ్రైవర్లు మరియు వ్యాను , జీపు , కారు ఓనర్ కం డ్రైవర్లు,, లారీలు, బస్సులు, ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్లు సుమారు 30 లక్షల మంది నిత్యావసర వస్తువులు, యంత్ర పరికరాలు, గృహ అవసర వస్తువులను గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు ప్రయాణికులను , సరుకులను గమ్యస్థానాలకు చేరవేస్తూ ప్రజా రవాణా రంగంలో కీలక పాత్ర పోసిస్తున్నారని తెలిపారు,దేశ రవాణా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న డ్రైవర్లు అనారోగ్యం పాలయినా , ప్రమాదం లో మరణించినా, ఆ కుటుంబం రోడ్డున పడుతుందని అందుకోసం డ్రైవర్ల సంక్షేమాన్ని పాలకులు గుర్తించి సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాల కాలం లో డీజిల్, పెట్రోల్, సి ఎన్ జి గ్యాస్ , మోటారు విడిభాగాల ధరలు మరియు జి ఎస్ టి పన్నులు రూపంలో 26 లక్షల కోట్ల రూపాయలు వసూలు చేసిందని తెలిపారు, గత ఎన్నికలకు ముందు చంద్రబాబు , పవన్ కళ్యాణ్ లు రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే డ్రైవర్ ల సంక్షేమానికి సంక్షేమ బోర్డు ను తీసుకువస్తామని, డ్రైవర్లకు సంవత్సరానికి 15000 రూపాయలు ఇస్తామని, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారని కానీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 8 నెలలు గడుస్తున్న ఏ ఒక్క హామీ ని అమలుచేయలేదని విమర్శించారు,కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన లు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశం లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎమ్. డి. మునీర్, పోలవరం నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి కారం దారయ్య , సిపిఐ జిల్లా నాయకులు ఎస్ . సాయిబాబు డ్రైవర్ సీనియర్ నాయకులు హనుమంతరావు మోసిన్ ఖాన్ మహమ్మద్ జాకీర్ నిమ్మగడ్డ వెంకటేశ్ వంగపండు రాంబాబు నాగిరెడ్డి సత్తిబాబు తెల్లం శ్రీనివాసరావు సూరం చంటి తదితరులు మాట్లాడారు.

## బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం: ఎమ్మెల్యే ధూళిపాళ్ల.








పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం నారాకోడూరు బుడంపాడు ప్రధాన రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ హామీ ఇచ్చారు. సోమవారం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో ఆయన క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆయన కోరారు. మృతుల కుటుంబాలకు ఆయన సానుభూతి తెలిపారు.

## వేతనాలు పెంచండి మహా ప్రభో... గ్రాట్యుటీ అమలు చేయాలి

**మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ అంగన్వాడి సెంటర్లుగా మారుస్తూ జీవోను జారీ చేయాలి**




శింగనమల నియోజకవర్గం/ నార్పల(జనం రిపోర్టర్ ):అంగన్వాడీల వేతనాలను పెంచాలని, గ్రాట్యుటీని అమలు చేయాలని, మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ అంగన్వాడి సెంటర్లుగా మారుస్తూ జీవో ఇవ్వాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు సిఐటియు అనుబంధ సంస్థ ఇచ్చిన పిలుపుమేరకు నార్పల మండల కేంద్రంలోని ప్రధాన అంగన్వాడీ కార్యాలయం ఎదుట ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించడం జరిగినది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 సంవత్సరం నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, గతంలో అంగన్వాడీలకు వేతనాల పెంపు మరియు తదితర సమస్యల పరిష్కారం కొరకు 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించామని, సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు 2024 జులైలో వేతనాలు పెచ్చుతామని అలాగే ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రభుత్వం మినిస్ట్రీ ఇచ్చారు కానీ నేటి వరకు సమస్యలు పరిష్కారం కాలేదు అలాగే వేతనాలను కూడా పెంచలేదని తెలిపారు. అనంతపురం జిల్లాలో ఈ మధ్యకాలంలో అంగన్వాడీలకు పని భారం ఎక్కువగా ఉందని, అధికారుల వేధింపులు ఉన్నాయని, ఎప్పుడంటే అప్పుడు సమాచారాలు అడిగిన వెంటనే రిపోర్టు పెట్టాలనడం, ప్రతిదీ గ్రూపులో పెట్టి యాప్ లు చేయమనడం, పై అధికారులు అంగన్వాడీలకు ఎక్కువగా ఒత్తిడి



తీసుకురావడం, అంతగా పరిచయం లేనటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని అంగన్వాడీలకు ఎటువంటి ట్రైనింగ్ ఇవ్వకుండా ప్రతిదీ సాంకేతిక పరంగా చేయాలనడం తదితర సమస్యలు ఉన్నాయని తెలిపారు. 26 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రాటివిటీని అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మినీ సెంటర్లోని మెయిన్ సెంటర్ లగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తింపచేయాలని, సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగుల అనే పదాన్ని తొలగించాలని, సర్వీస్ లో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు 20 వేల రూపాయలను ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వివిధ రకాల యాప్స్ కాకుండా ఒకే యాప్ ఉండేలా చేయాలని, ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలని, ఫ్రీ స్కూల్ పిల్లలకు కూడా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని, ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ అంగన్వాడి సెంటర్లో ఉండేలా జీవో ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారాల కోసమే ఈ ధర్నా చేపడుతున్నామని ప్రాజెక్టు అధ్యక్షురాలు శ్రీదేవి తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో విజయలక్ష్మి, జయలలిత, కళావతి, రామాంజినమ్మ, రేణుక, రమాదేవి, సుధామణి, పద్మావతమ్మ, అనంతలక్ష్మి, శశికళ తదితరులతోపాటు పుట్లూరు ఎల్లనూరు నార్పల మండల అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్లు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ దేవస్థానమునకు నిత్య అన్నదాన పథకానికి రూ.51,116/- విరాళం



పెదకాకాని (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా నూతక్కి గ్రామ వాస్తవ్యులు బొల్లా సాంబిరెడ్డి ధర్మపత్ని విజయలక్ష్మి దంపతులు సోమవారం ఉదయం దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు రూ. 51,116/–లు విరాళం అందించినట్లు దేవస్థాన ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఉప కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు. దాతలకు ప్రత్యేక దర్శనం,వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు. సం/– గోగినేని లీలా కుమార్,ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి.

## పులస నూతల గ్రామంలో నీటి ఎద్దడి సమస్య ఎక్కువగా ఉందని, సమస్య లేకుండా చేయాలని అడిగారు
## వెంటనే స్పందించి తొందర్లోనే నీటి సమస్య లేకుండా చేస్తామని పంచాయతీ సెక్రెటరీ, శ్యామల పరిష్కారం చేస్తా అన్నారు

**ఇట్లు ఆకుల విజయకుమార్ అలియాస్, బాబు**



నార్పల(జనం రిపోర్టర్ ): మండలం పులసల నూతల గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని గ్రామ ప్రజలు ఆకుల బాబు కి తెలపడంతో వెంటనే సంబంధిత అధికారులతో వెళ్లి పంచాయతీ బోర్లు,నీటి ట్యాంకు, పైప్ లైన్లను, పరిశీలించి అతి తొందరలో గ్రామ ప్రజలకు నీరు అందేలా చూడాలని తెలియజేసిన



నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) , ఈ కార్యక్రమంలో, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ జనార్దన్ , యు ఆర్ డి, శైలజ రాణి,పంచాయతీ కార్యదర్శి శ్యామల , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు కృషి చేయాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎం ఎల్ సి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపును కాంక్షిస్తూ రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న టీటీడీ బోర్డు మెంబర్ ఎం ఎల్ సి ఎన్నికల పరిశీలకులు జంగా కృష్ణమూర్తి , అనగాని శివప్రసాద్ అన్నారు ఈనెల 27వ తేదీ జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . రేపల్లె నియోజకవర్గ టీడీపీ – జనసేన – బీజేపీ పార్టీల నాయకులు.

## ఫిబ్రవరి 20న చలో విద్యుత్ సౌదను జయప్రదం చేయండి....
## -టివిఏసి జేఏసీ పెద్దపల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం, ఫిబ్రవరి 17. తెలంగాణ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 20 వేల మంది అర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని టివిఏసి ఆధ్వర్యంలో ఈ నెల 20 న తలపెట్టిన చలో విద్యుత్ సౌద కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, టివిఏసి జేఏసీ పెద్దపల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం రామగుండం మల్యాలపల్లి సబ్ స్టేషన్ లో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులతో కల్సి చలో విద్యుత్ సౌధ వాల్ పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలో పనిచేస్తూ, అందరికీ వెలుగును అందిస్తున్న 20 వేల మంది ఆర్టిజన్ కార్మికుల జీవితాలు ఉద్యోగ భద్రత లేక ఆవేదన లో ఉన్నారని ఆవేదన చెందారు. విద్యార్హతను బట్టి వారికి సబ్ ఇంజనీర్, జేఎల్ఎం,జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులని ఇవ్వాలని కోరారు. గతంలో ఎన్నికల ముందు ప్రస్తుత డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్రలో ఆర్టిజన్ కార్మికులకు అధికారంలోకి రాగానే వెంటనే ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి దృష్టి కూడా ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగిందని, మేనేజ్మెంట్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. 20వేల మంది ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈనెల 20వ తేదీన విద్యుత్ సౌధ వద్ద సిఎండి కి వేలాది మందితో మెమొ రాండం కూడా ఇవ్వడం జరుగుతుంది. అయినా కూడా ఈ సమస్యను పరిష్కరించకుంటే ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు, ప్రభుత్వం,మేనేజ్మెంట్ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అవుల మహేష్, సందీప్, జి. కిరణ్, ఏ.శ్యామ్, ఆంజద్,ప్రసాద్, నాగరాజు, కృష్ణ,జి .శ్రీను, డి రవి,కే.శ్రీను,ఎన్.శంకర్, సాంబ, నర్సయ్య, కుమార్ ,ప్రసాద్, నాగరాజు సత్తయ్య, కే నాగరాజు మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదిదారుల వద్దకు వచ్చి ఫిర్యాదులు స్వీకరించిన సీపీ....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 17.సోమవారం రామగుండం పోలీస్ కమీషనర్ ప్రధాన కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ నేరుగా ఫిర్యాదుదారుల వద్దకు వచ్చి, వారి సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.రామగుండం కమీషనరేట్ పరిధిలోనీ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తు లను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం, సంబంధిత స్టేషన్ ల



యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ, ముందుకు సాగడమే లక్ష్యంగా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ పని చేస్తుందని రామగుండం పోలీస్ కమీషనర్ తెలియజేశారు.

## విజ్ఞాన్స్ వర్సిటీలో డ్రోన్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో డ్రోన్ టెక్నాలజీ సెంటర్ ( సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ అటానమస్ సిస్టమ్స్)ను ప్రారంభించామని వర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ డ్రోన్ టెక్నాలజీ సెంటర్‌ను హైదరాబాద్‌లోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు విజ్ఞాన్స్ యూనివర్సిటీల సంయుక్త ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. డ్రోన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్‌లోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డీ.విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరై డ్రోన్ సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ సెంటర్‌ను విజ్ఞాన్స్ వర్సిటీలో ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సెంటర్ వలన విద్యార్థులకు డ్రోన్ డిజైన్, ప్రోగ్రామింగ్, డ్రోన్ల



వినియోగంపై శిక్షణ అందిస్తామన్నారు. డ్రోన్ టెక్నాలజీలో హ్యాండ్స్ ఆన్ అనుభవం కల్పించేందుకు ల్యాబ్ సౌకర్యాలు, విద్యాపరమైన కోర్సులు, వర్క్‌షాప్‌లు నిర్వహిస్తామన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఆటోనమస్ నావిగేషన్, రిమోట్ సెన్సింగ్‌పై ప్రత్యేక కోర్సులను ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. విద్యార్థులకు పరిశ్రమ నిపుణులతో వర్క్‌షాప్‌లు, సెమినార్లు, అతిథి ఉపన్యాస కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు కొత్త డ్రోన్ ఆధారిత స్టార్టప్‌లను ప్రారంభించేందుకు మద్దతును అందిస్తామన్నారు. పరిశ్రమలతో కలిసి కొత్త డ్రోన్ సొల్యూషన్‌ల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. డ్రోన్ టెక్నాలజీలో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలతో సహకారానికి తోడ్పాటుపడతామన్నారు. డ్రోన్ టెక్నాలజీలో విద్యార్థులకు పోటీలు మరియు హ్యాకథాన్‌లు నిర్వహించి వాటిలో శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి చేస్తామన్నారు. డ్రోన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామింగ్‌పై పోటీలు నిర్వహించడం, డ్రోన్ పై కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించే కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ డ్రోన్ సెంటర్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, పరిశోధనలను అభివృద్ధి చేస్తూ, పరిశ్రమ అవసరాలకు తగిన నైపుణ్యాలను అందించేందుకు ఓ మంచి వేదికగా నిలుస్తుందన్నారు. విద్యార్థులకు ఈ డ్రోన్ సెంటర్ వలన ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్ట్ అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. అంతేకాకుండా మల్టీ డిసిప్లినరీ కోర్సులు, పేటెంట్లు మరియు నూతన ఆవిష్కరణల అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి .



రేపల్లె (జనం రిపోర్టర్ ):మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరక్కుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలి అనే సూచినల మేరకు సోమవారం నిజాంపట్నం శివారు గోకర్ణ మఠం గ్రామం లో వేంచి యున్న గంగా భ్రమరాంబ సమేత గోకర్ణేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో ఎస్సై కే తిరుపతిరావు మరియు తహసీల్దార్ షాకీర్ భాషా దేవాదాయ ఎండోమెంట్ అధికారులు మరియు తిరునాళ్ల కమిటీ మెంబర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతిరావు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని అందుకు అన్ని అనుమతులు తీసుకోవాలని ఇవే రూల్స్ నిజాంపట్నం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత గోకర్ణేశ్వర స్వామి వారి దేవాలయానికి కూడా చెందుతాయని ఎస్ఐ తెలిపారు. కల్చర్ యాక్టివిటీస్ అశ్లీల నృత్యాలు ప్రదర్శించరాదని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువల్ల నిబంధనలు తప్పనిసరిగా పాటించి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. నిబంధనలు ధిక్కరించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని దేవాలయ ప్రాంగణంలో ఎవరైనా మద్యం సేవిస్తే వారిపై కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెడతామని హెచ్చరించారు. అంతేకాక శివాలయ ప్రాంగణంలో రాజకీయ నాయకుల సెక్సీ లు, పోస్టర్లు, పెట్టరాదన్నారు. ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని మరియు సీసీ కెమెరాలు, వెయ్యి మంది భక్తులు గుమ్మిగుడి నట్లయితే డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పూర్తి అనుమతులు తీసుకుని సెక్యూరిటీ బందోబస్తు మధ్య భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా చూడాలని ఎస్సైసూచించారు. తాసిల్దార్ షాకీర్ పాషా మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తుల వాహనాలకు ప్రత్యేకమైన పార్కింగ్ ఏర్పాటు చేయాలని అలాగే ప్రభలు గుడి దగ్గరకు బయలుదేరే ముందు రహదారి లో ఉన్న విద్యుత్ తీగలు, చిన్న చిన్న చెట్లు సరి చేసుకోవాలని చెప్పారు. ప్రభల పైన రాజకీయ నాయకుల ప్రసంగాలు చేయరాదన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించి ఉత్సవాలు జరుపుకోవాలని దేవాలయానికి వచ్చే భక్తులకు త్రాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో శివాలయ ఉత్సవ కమిటీ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి



పొన్నూరు(జనం రిపోర్టర్ ):రాష్ట్ర ప్రగతికి అహర్నిశలు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు మద్దతుగా నిలవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు కోరారు. సోమవారం గుంటూరు జిల్లా పొన్నూరు మండలం దోప్పలపూడి గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ అవరణంలో పట్టభద్రులతో , కూటమి నాయకులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కూటమి అభ్యర్థికి ఓటు నిరుద్యోగుల ఉద్యోగావకాశాలకు తొలి మెట్టు అవుతుందన్నారు. ఈనెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేసి విజయాన్ని చేకూర్చాలని కోరారు. మంచి వ్యక్తిత్వం కలిగిన ఆలపాటికి పట్టభద్రులు మద్దతుగా నిలవాలని, శాసనమండలి ఎన్నికల్లోనూ కూటమి ప్రభుత్వానికి అఖండ విజయాన్ని చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, స్టేట్ మైనార్టీ కమిటీ సభ్యులు, మౌసిన్ , పొన్నూరు నియోజకవర్గం మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రా రామారావు, పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, సౌపాటి వెంకటరావు, గనిపిశెట్టి రామకృష్ణ, దోప్పలపూడి గ్రామ పార్టీ నాయకులు, పట్టభద్రులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా కెసిఆర్ జయంతి ఉత్సవాలు జరిపిన గ్రామ కమిటీ అధ్యక్షుడు దన్నారం ప్రకాష్..!!

**కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి..!!**

**ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేసిన బి ఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీఅధ్యక్షుడు దన్నారం ప్రకాష్..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ ఫిబ్రవరి 17 (జనం రిపోర్టర్) వికారాబాద్ జిల్లా పరిధిలోని చేవెళ్ల కాంసెన్సీ ఆధ్వర్యంలో నవాబుపేట్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా తిమ్మారెడ్డిపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీఅధ్యక్షుడు అయినటువంటి దన్నారం ప్రకాష్ కేకును కట్ చేశారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో తిమ్మారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కెసిఆర్ జన్మదిన శుభ సందర్భంగా ఆయన పుట్టినరోజు శుభ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష అట్టలు అందజేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అయినటువంటి దన్నారం ప్రకాశం మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఎలాంటి లోట్లు బాటు లేకుండా మరియు నోట్ బుక్కులు పుస్తకాలు స్కాలర్షిప్లు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే ఉపాధ్యాయుల సమస్య లేకుండా తీర్చి దిద్దిన మహానేత మన కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నటువంటి సమస్యలను తిర్చి దిద్దిన ఘనుడే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఆయనతెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఎలాంటి నీటి సమస్య లేకుండా మిషన్ భగీరథ నీటిని అందించిన మహా గొప్ప నేత కెసిఆర్ అన్నాడు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో స్మశాన వాటిక, రుణమాఫీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, క్రీడా ప్రాంగణం, అనేక రకాలుగా ప్రజలకు ఉన్న సమస్యను తీర్చి దిద్దినఘనుడే మన కేసీఆర్ అని అన్నాడు. దానిని దృష్టిలో ఉంచుకొని ఈరోజు ఆయన జన్మదిన శుభ సందర్భంగా తిమ్మారెడ్డిపల్లి గ్రామంలోని



ప్రాథమిక పాఠశాలలో ఉన్న అటువంటి 30 మందివిద్యార్థులకు పరీక్ష అట్టలు బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రకాశంఅందజేశారు.బిఆర్ఎస్ అధినేత మనతెలంగాణ లో మొట్ట మొదటి తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా పుట్టినరోజు కేక్ కట్ చేసి అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు అనంతరం నిర్వహించిన విద్యార్థులకు మన గ్రామం లో ఉన్నటువంటి పాఠశాలలో ఎలాంటి సమస్య లేకుండా విద్యార్థులను తీర్చు తిదుతామని గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రకాశం అన్నారు. ఇకముందు ఎలాంటి సమస్యలు ఉన్న మునుముందు అనేక సౌకర్యాలు కల్పిస్తామని ప్రకాశం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశి కలదర్, తోటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామంలోని యువజన సంఘాల నాయకులు వివిధ పార్టీ రాజకీయ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు జైపాల్ రెడ్డి, శ్రీకాంత్, నాగరాజ్, నవీన్, శ్రీనివాస్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అవధూత రమేష్ నాయనా ఆరాధన సందర్భంగా రమేష్ నాయనా నటరాజ్ బాబా భక్త బృందం సహకారంతో నిరుపేదలకు భోజన పంపిణీ



ఫిబ్రవరి (జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేముసైతం అనే కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు నిరుపేదలకు భోజన పంపిణీ చేస్తూ వస్తున్నారు ఈ మేం సైతం కార్యక్రమంలో భాగంగా మిగిలిన భోజనం మాత్రమే కాకుండా స్వయంగా భోజనం వండి ఈరోజు అవధూత రమేష్ నాయనా ఆరాధన సందర్భంగా అవధూత నాయనా నటరాజ్ బాబా భక్తుల బృందం ఫౌండేషన్ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ లో మరియు పొదిలి పంచాయితీ ఆఫీస్ సమీపం లోని తిరుగుతున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు పెంచండి మహా ప్రభో... గ్రాట్యుటీ అమలు చేయాలి

**మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ అంగన్వాడి సెంటర్లుగా మారుస్తూ జీవోను జారీ చేయాలి జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజబెత్**



వేటపాలెం ఫిబ్రవరి 17 (జనం రిపోటర్ ) అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ డిమాండ్ చేశారు సోమవారం వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని తెలిపారు సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించకపోవడంతో అంగన్వాడీలు దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదం వ్యక్తం చేశారు చట్టపరంగా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోయే రోజులలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చీరాలసిఐటియు పట్టణ అధ్యక్షులు, వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం వసంతరావు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు



పి.ప్రమీల ప్రాజెక్ట్ కార్యదర్శి ఎ. బ్యూలా, సుజీవన.సెక్టార్ లీడర్స్ పద్మ ,శిరీష,పద్మావతి, బుల్లేమ్మాయి,జ్యోతి,లక్ష్మి, సులోచన, అనిత,జ్యోతి.భులక్ష్మి,నిర్మల,పద్మ తదితరులు పాల్గొన్నారు

# రైతు సేవ కేంద్రంలో మాత్రమే నమోదు చేసుకోండి ఏవో వీర నరేష్



గుడిబండ(జనం రిపోర్టర్ ): మండలంలోని సోమవారం గునే మోరుబాగల్, మోర్ బాగల్ జమ్ములబండ రైతు సేవా కేంద్రాలను సందర్శించిన ఏవో వీర నరేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను రైతులు అందరికీ కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పని సరిగా నమోదు చేసుకోవాలని సూచించారు మండలంలోని భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా తమ పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రాలను సందర్శించి రైతు సేవ కేంద్రం అధికారి ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేసుకుని ఐడిని పొందవలసిందిగా తెలిపారు రైతులు కేవలం రైతు సేవా కేంద్రం అధికారి దగ్గర మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి బయట వ్యక్తిల దగ్గర చేయించుకుని డబ్బులు ఇచ్చి మోసపోకండి అని రైతులకు తెలియజేశారు ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# సంత్ సేవాలాల్ మహారాజ్ ఇచ్చిన బోధనలు, ఆచరణలను పాటిస్తూ సమాజ సేవకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని పురస్కరించుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేపట్టిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... సమాజంలో సంచార జాతులుగా ఉండే బంజారాలను చైతన్యపరచడంలో కీలక పాత్ర పోషించారన్నారు. సంత్ సేవాలాల్ జంతు బలి నిషేధాన్ని ప్రచారం చేసిన గొప్ప అహింసా వాదని కలెక్టర్ తెలిపారు. గోవు యొక్క ప్రాధాన్యతను గుర్తించి వాటిని కాపాడే దిశగా కృషి చేసిన మహనీయుడని కలెక్టర్ కొనియాడారు. అనంతపూర్ జిల్లా, గుత్తి మండలంలో జన్మించిన సేవాలాల్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో పర్యటించి బంజారాల ఎదుగుదలకు ఎంతగానో కృషిచేసి బంజారాల ఆరాధ్య దైవంగా కీర్తించబడుతున్నారని కలెక్టర్ అన్నారు. కుల, మతాలకు అతీతంగా పనిచేసిన వ్యక్తిగా అదేవిధంగా మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా జంతుబలి నిషేధం కోసం కృషి చేసిన



అహింసవాది అని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా హిందూ ధర్మాన్ని కాపాడుకునే దిశగా అడుగులు వేసిన మహోన్నత వ్యక్తి సంత్ సేవాలాల్ అని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఎండబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాస్, లీడ్ బ్యాక్ మేనేజర్ యాదగిరితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈసంపల్లి రాజేందర్, సిపిఐ ఎం ఎల్ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.విశ్వనాధ్ పైన రాజేందర్ చేసిన నిరాధారమైన ఆరోపణలను ఖండిస్తున్నాం...

**–దాంక లచ్చన్న పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి....**

రామగుండం(జనం రిపోర్టర్ ): ఈసంపల్లి రాజేందర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గంలో పనిచేస్తున్న క్రమంలో ఉద్యోగాలు పెట్టిస్తానని ,కొందరి దగ్గర డబ్బులు తీసుకొని కేసులో ఇరికి ఇప్పటికీ కేసులో తిరుగుతున్న మాట వాస్తవమా కాదా.. అదేవిధంగా ఎగనామం పెట్టి ఇంటికి వస్తే నేను దళితున్ని నేను ఎస్సీ ఎస్టీ కేస్ పెడతానని, వారిని బెదిరించింది వాస్తవమా కాదా.... కట్టుకుంటాను లేకుంటే నేను బ్రతిమి లాడుకుంటాను అన్నది వాస్తవమా కాదా.. వారు తిలక్ నగర్ ఆఫీసు ముందు నిన్ను అడుగుతే పైసలు ఇవ్వమని నాయకత్వం అడుగుతే వేరే మనిషిని పెట్టిచ్చి ఆ డబ్బులు నేను ఇటు ఇస్తానని నాయకత్వం ముందు అన్నమాట వాస్తవమా కాదా... ఆ తరువాత వారు నాయకత్వాన్ని అడుగుతే రాజేందర్ వారి డబ్బులు వాళ్లకు ఇవ్వమని నాయకత్వం రాజేందర్ ను అడుగుతే, 60000 ముట్టినయని నీవు అన్న మాట వాస్తవమా కాదా.. అయినా నాయకత్వం వారి డబ్బులు వారికి ఇవ్వమన్నది వాస్తవమా కాదా.. ఇప్పుడు బండారి ప్రశాంత్ అనిల్ డబ్బులు నేను ఇల్లు అమ్మిన తర్వాత ఇస్తానని 40000 విట్టల్ నగర్ ఎన్ .సమ్మన్న ద్వారా వారికి నీవు మీ ఇంటికాడ ఇచ్చింది వాస్తవమా కాదా.. ఇటువంటి అన్ని ఒక విప్లవ కార్యకర్తగా నీవు చేయకూడదని మేము చెప్పినా కూడా దొంగ నాటకాలు ఆడి, డబ్బులు దండుకొని వారు ప్రెస్ మీట్ పెడితే వారికి సమాధానం చెప్పకుండా సంబంధం లేని కె విశ్వనాథ్ సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పైన దొంగ ఆరోపణలు చేయడం సరైనది కాదని మేమంటున్నాం, ఇక కే విశ్వనాథ్ కు లక్ష రూపాయలు ఇచ్చానని దొంగ మాటలు, దొంగ అబద్ధాలు చెప్పుతు పేపర్ ప్రకటన ఇవ్వడం జరిగింది. ఇక కె. విశ్వనాథ్ కు సిల్వేరి ప్రశాంత్, బండారి.అనిల్ వారు డబ్బులు ఇవ్వమని అడిగితే వారు మీరు తెల్సుకో వాలి కానీ మధ్యన కే. విశ్వనాధ్ ను. సి.పి.ఐ.ఎం.ఎల్ డెమోక్రసీ( చంద్రన్న) పార్టీని బదనాం చేయడం, ఆరోపణలు చేయడం ఈసంపల్లి రాజేందర్ మానుకోవాలని, ఇలాగనే ప్రకటనలు చేస్తే నీవు ఎవరెవరి దగ్గర డబ్బులు తీసుకున్నా ఓ వారి తరపున నీకు సరైన తీర్పు ప్రజలు చెపుతారు. ఇక కే విశ్వనాథ్ నీలాగా పై రవి చేస్తానని డబ్బులు తీసుకొని వాడుకొని, ఎగపెట్టినటువంటి దాఖలాలు ఉన్నాయా.. నీకు నీ కుటుంబాన్ని తనకు తోచిన విధంగా సహాయం చేశాడు కానీ ఎక్కడ కూడా కామ్రేడ్ కే విశ్వనాథ్ తన సొంత పనికి పార్టీని ఎక్కడ వాడుకోలేదు, ఇక కాంట్రాక్టు వెంకటి దగ్గర కాంట్రాక్ట్ వర్క్ తీసుకున్నాడని ఆరోపణ చేయడం జరిగింది, అది సదానందం అనే నిరుద్యోగి నేను కాంట్రాక్ట్ వర్క్ చేసుకుంటానని అంటే అతని దగ్గర ఆ నిరుద్యోగికి. కే విశ్వనాథ్.వెంకటి దగ్గర సబ్ కాంట్రాక్టు ఇప్పియడం జరిగింది. కానీ అది మా నాయకుడు కే విశ్వనాథ్ కాంట్రాక్టు తీసుకున్నట్లు తప్పుడు ఆరోపణలు చేశావు,ఇప్పుడు నీవు ఉన్నటువంటి పార్టీ నాయకత్వానికి తెలుసు మరొక ఆరోపణ మా నాయకుడు కే విశ్వనాథ్ పెయింటింగ్ కాంట్రాక్ట్ తీసుకున్నాడిని, దాంట్లో పనులు పెట్టిస్తానని రాజేందర్ లక్ష రూపాయలు కే విశ్వనాథ్ కు ఇచ్చినట్లుగా ఆరోపణ చేయడం




జరిగింది. అది జనగామ సాగర్. విశ్వనాథ్ కొడుకు శ్రీకాంత్ కలిసి వర్క్ చేశారు. దాంట్లో విశ్వనాథ్ కొడుకు పెట్టుబడి పెట్టి లాస్ అయిన మాట వాస్తవమా కాదా.. రాజేందర్, నాయకులందరికీ తెలుసు విశ్వనాథ్ కొడుకు ఆ కాంట్రాక్ట్ నుండి వైదొలిగి కే విశ్వనాథ్ రిటైర్డ్ అయిన తర్వాత అయినటువంటి డబ్బులు అవన్నీ ఆ వర్క్ లో పెట్టి లాస్ అయిన మాట వాస్తవమా కాదా.. విశ్వనాథ్ తన తిలక్ నగర్లో ఉన్న ఇల్లు ప్లాట్లు అమ్మి అప్పులు కట్టిన సంగతి అప్పుడున్న నాయకత్వానికి, రాజేందర్. కు పైన ఉన్న విషయాలు ఇప్పుడు వెనుక వేసుకొస్తున్న నాయకులు ఎస్ వి. ఎమ్మెస్. కు కూడా తెలుసు, అయినా కూడా పైపేర్కొన్న ఇద్దరు నాయకులు.ఈసంపల్లి రాజేందర్ తో ప్రకటనలు ఇప్పియడం సరైనది కాదు.ఇక మా చంద్రన్న వర్గంలో చేయాలని రాజేందర్ ను విశ్వనాథ్ మానసికంగా ఇబ్బంది పెడుతున్నాడని అన్నాడు,అతను ఎన్నోసార్లు మాస్ లైన్లకు పోతానని అదేవిధంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వి.వి నాయకత్వం తోటి మాట్లాడింది వాస్తవమా కాదా.. చంద్రన్న వర్గం నుండి ఎస్ వి ఎమ్మెస్ ఒక ముఠా తోటి రాజేందర్ వెళ్లడం జరిగింది. మేము మా పార్టీ నాయకత్వం ఒక ఫైర్ వికారి పీడ వదిలిందని మేము అనుకుంటున్నాం,కానీ అతన్ని మేము రమ్మని ఏనాడు కూడా అనలేదు, అది ఇప్పటికైనా అతని అబద్దాల కోరుతనాన్ని, అతని పైరవీకారితనాన్ని అతని తాగుబోతు అతన్ని ఇప్పుడు ఏదైతే తీసుకుంటున్న నాయకత్వం రాజేందర్ ఎడల ఆలోచించాలని, ఇప్పటికే ఐఎఫ్టియు పేరు చెప్పుకొని ఉద్యోగాలు పెట్టిస్తామని, భూములు జాగలు ప్లాట్లు కొనుక్కున్నటువంటి నాయకుల పైన కాంట్రాక్ట్ కార్మికులు నిలదీస్తున్నటువంటి పరిస్థితి మన ముందు కనిపిస్తుంది, అయినా ఇప్పటికైనా ఐ ఎఫ్ టి యు యొక్క పోరాట స్ఫూర్తిని తీసుకొని, ఇటువంటి పైరవికారులకు, పంచాయితీల బ్రోకర్లకు తాగుబోతులకు కార్మికులే సరైనటువంటి బుద్ధి చెప్తారని తెలియజేస్తున్నాం అని దాంక లచ్చన్న తెలిపారు.

# సుమారు పది లక్షల విలువైన నకిలీ విత్తనాలను పట్టుకున్నా జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు

**ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్ ):నమ్మదగిన సమాచారం మేరకు తేది 16.02.2025 రోజున జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్,టాస్క్ ఫోర్స్ టీమ్, పెద్దేముల్ పోలీస్ అధికారులు మరియు పెద్దేముల్ వ్యవసాయాధికారి పి.పవన్ ప్రీతం లు పెద్దేముల్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఒక వ్యక్తి నాలుగు ప్లాస్టిక్ సంచులతో అనుమానాస్పదంగా కనిపించగా అతనితో పాటుగా ఉన్న సంచులను పరిశీలించగ వాటిలో ఎలాంటి లేబుల్స్ కాని, లాట్ నెంబర్ గాని, బ్యాచ్ నెంబర్స్ గాని , తయారుచేసిన తేది గాని,గడువు తేది గాని ఎలాంటి సమాచారం లేకుండా పత్తి విత్తనాల ప్యాకెట్లు ఉన్నాయి మరియు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా పత్తి విత్తనాలు ఉన్నాయి. ఇట్టి విత్తనాలను వ్యవసాయాధికారి పరిశీలించి నకిలీ పత్తి విత్తనాలు అని తెలిపినారు. ఇట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగ అతని పేరు ఉప్పలపాటి వసంత్ రావు %=/శీ% కోనంకి గ్రామం, మర్టూర్ మండలం , బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్టం అయితే అతను గత 15 సంరత్సరాల నుండి గాజుర్ కోట్ గ్రామం, గుర్మిట్కల్ తాలూకా , యాద్గీర్ జిల్లా , కర్ణాటక లో నివాసం ఉంటున్నాడు అని తెలిపినాడు. ఇట్టి సంచులలోని నకిలీ విత్తనాలను గుర్మిట్కల్ నుండి తీసుకొని వచ్చి రైతులకు అమ్మడానికి పెద్దేముల్ వచ్చానని తెలపడం జరిగింది. పంటల కాలం లో అంటే జూన్ నెలలో ఈ నకిలీ పత్తి విత్తనాలు తెచ్చే అమ్మితే పోలీస్, వ్యవసాయ అధికారుల నిఘా ఎక్కువగా ఉంటుంది అని,అందుకే ప్రభుత్వ అధికారులకు అనుమానం రాకుండా ఎక్కువ లాభాల గురించి ముందుగానే ఇట్టి



నకిలీ పత్తి విత్తనాలను తీసుకొని వచ్చి అమాయక రైతులకు ఎక్కువ ధరలకు అమ్ముతు మోసపూరితంగా లాభాలు ఆర్జిస్తాము తెలియజేయడం జరిగింది. మొత్తం 4 నాలుగు సంచులలో సుమారు 2,70,000 రూపాయల విలువ కల్గిన , 150 కేజిల నకిలీ పత్తి విత్తనాలు పంచుల సమక్షం లో పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం టాస్క్ ఫోర్స్ అధికారులు మరియు పెద్దేముల్ పోలీస్ అధికారులు నిందితుని ప్రస్తుత నివాసం అయిన గాజుర్ కోట్ గ్రామం, గుర్మిట్కల్ తాలూకా , యాద్గీర్ జిల్లా , కర్ణాటక రాష్టం వెళ్ళి సోదాలు నిర్వహించగా అక్కడ సుమారు 7,20,000 లక్షల రూపాయల విలువ కల్గిన 4 క్వింటల్లా నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అతని దగ్గర ఎలాంటి ప్రభుత్వ పత్రాలు కూడా లేవు. ఇట్టి వ్యక్తి పైన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరుగుతుంది. నకిలీ పత్తి విత్తనాల వ్యాపారం చేస్తుండగా ఇతనిపైన గతంలో బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని , రైతులు నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని, ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా టాస్క్ ఫోర్స్ అధికారులకు గాని డైల్ 100 కు గాని సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది.

## సీజ్ చేసిన పత్తి విత్తనాల వివరాలు

1) నాలుగు ప్లాస్టిక్ సంచులలో సుమారు 2,70,000 రూపాయల విలువ కల్గిన 150 కేజిల నకిలీ విత్తనాలు. 2) నిందితుని నివాసం లో సుమారు 7,20,000 రూపాయల విలువ కల్గిన 400 కేజి ల నకిలీ పత్తి విత్తనాలు.మొత్తం 9,90,000/- రూపాయల విలువ కల్గిన 550 కేజి ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.నేరస్థుని వివరాలు :పర్మినేట్ అడ్రెస్ : ఉప్పలపాటి వసంత్ రావు కోనంకి గ్రామం, మర్టూర్ మండలం , బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్టం.ప్రసెంట్ అడ్రెస్ : గాజుర్ కోట్ గ్రామం, గుర్మిట్కల్ తాలూకా , యాద్గీర్ జిల్లా , కర్ణాటక రాష్టం .ముందస్తు సమాచారం తో నకిలీ విత్తనాలను పట్టుకున్నా కరణ్ కోట్ ఇన్స్పెక్టర్ నగేష్,పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్ రెడ్డి,టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ మరియు సిబ్బందిని అభినందించడం జరుగుతుంది.

